TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 44 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.07.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## అంగరంగ వైభవంగా నిమజ్జనోత్సవం




హైదరాబాద్ అమృత్ తెలంగాణ: నగరంలో గణేశ్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. జై బోలో గణేష్ మహారాజ్‌కీ జై అంటూ చిన్నాపెద్దా తేడా లేకుండా చేస్తున్న నృత్యాలు.. డ్యాన్స్ స్టెప్పులు, పీకల మోతలు, డప్పుచప్పుళ్లతో.. శంకర్‌కా భేటా.. ఘూడీమే బైటా.. అంటూ ప్రజల నినాదాలతో నగరంలో హోరెత్తిపోయింది. జంటనగరాలతోపాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చిన వేలాది మంది ప్రజలతో ట్యాంక్‌బండ్ పరిసరాలు కిటకిటలాడాయి. శనివారం వేల సంఖ్యలో విగ్రహాలు హుస్సేన్ సాగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో గణనాథులు గంగమ్మ ఒడికి చేరాయి. పలు రూపాల్లో కొలువైన గణనాథుని విగ్రహాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్రను చూడటానికి జనం భారీగా తరలిరావడంతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు కిక్కిరిశాయి. నిమజ్జన ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ జితేందర్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సీపీ సివి.ఆనంద్ హెలికాప్టర్‌లో ఏరియల్ వ్యూ ద్వారా పర్యవేక్షించారు. ట్యాంక్‌బండ్‌పై సీఎం రేవంత్ రెడ్డి, విపక్ష నేత కేసీఆర్ పేరుతో ఆలపించిన పాటలు హోరెత్తించాయి. దాంతో సందర్శకులు, రాజకీయ నాయకులు సైతం నృత్యాలు చేశారు. ఆదివారం ఉదయం వరకూ నిమజ్జన ప్రక్రియ కొనసాగనుంది. అయితే, డీజేలకు అనుమతిలేదంటూ పోలీసులు చెప్పినా.. గుండెలు అదిరే మైక్ సౌండ్స్ ఆగలేదు.

ఆకస్మికంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం

వినాయక నిమజ్జనం నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆకస్మికంగా ట్యాంక్‌బండ్‌కు వచ్చి గణేష్ నిమజ్జనాలను పరిశీలించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకుని భద్రతా ఏర్పాటను పరిశీలించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని నేరుగా జనాన్ని అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా వచ్చిన సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు వెంటనే భద్రతా చర్యలను పటిష్టం చేశారు. ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. విగ్రహాల నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. ఉత్సవ సమితి వేదికపైకి ఎక్కి గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు.

ప్రశాంతంగా ఖైరతాబాద్ విశ్వమహాగణపతి నిమజ్జనం

ఖైరతాబాద్ 69 అడుగుల మహాగణేశ్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. శోభాయాత్ర, నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు మొదలైన శోభాయాత్ర రాజ్‌ధూత్ హోటల్, టెలిఫోన్ భవన్, సెక్రటేరియేట్ మీదుగా 12 గంటలకు ట్యాంక్ బండ్‌కు చేరుకుంది. 1:30 గంటలకు ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నెంబర్ (బాహుబలి క్రేయిన్) క్రేయిన్ సహాయంతో నిమజ్జనం చేశారు. క్రేన్ నెం.12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. ఆదివారం ఉదయం వరకు నిమజ్జనం ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: జేఎన్టీయూ సిరిసిల్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంపై సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, జేఎన్టీయూ వీసీ టి కిషన్‌కుమార్‌రెడ్డితో ఆయన ఫోన్‌లో సంప్రదించారు. జేఎన్టీయూ సిరిసిల్లలో ఇంజినీరింగ్ కాలేజీ కోసం శాశ్వత భవనాల నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరగతులకు ఆటంకం కలగకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. సిరిసిల్లలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమ హయాంలో ప్రారంభించిన జేఎన్టీయూ సిరిసిల్ల ఇంజినీరింగ్ కాలేజీకి అవసరమైన శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేములవాడలోని డిగ్రీ కాలేజీలో కొనసాగుతున్న ప్రస్తుత తాత్కాలిక తరగతి గదులకు తాళం వేయడంతో ఇంజినీరింగ్ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై పత్రికల్లో వచ్చిన వార్తను ఆయన సీరియస్‌గా తీసుకున్నారు. ప్రస్తుతం నడుస్తున్న తీరుగానే స్థానిక అగ్రహారంలోని డిగ్రీ కాలేజీ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంటనే కాలేజీతో అవసరమైన ఒప్పందం చేసుకుని పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలను చెల్లించేలా చూడాలని కోరారు.

ఈ అంశంలో సానుకూలంగా స్పందించిన సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించడంతోపాటు తరగతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారని వివరించారు.

## ఆదిలాబాద్ పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ భారీ భద్రత ఏర్పాటు



అమృత్ తెలంగాణఆదిలాబాద్‌న్యూస్ అదిలాబాద్ పట్టణంలోవినాయకనిమజ్జనంసందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ భారీ భద్రత ఏర్పాటు చేపట్టారు.అశోక్ రోడ్, దేవిచంద్ చౌక్, గాంధీ చౌక్ ప్రాంతాల లోస్వయంగాజిల్లాఎస్పీకాలినడకనవెళ్లిఏర్పాట్లను పరిరక్షించడంతో పాటు,

నిమజ్జనం జరుగుతున్న తీరు డీఎస్పీ జీవన్ రెడ్డితో కలిసి పరిశీలించారు...

## మహాభారతాన్ని గోండిలో రచించిన ఘనత మన ఆదిలాబాద్ ఆదివాసికి దక్కడం అదృష్టం... జోగు రామన్న ప్రశంసలు.



సన్మానిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదివాసి బిడ్డ తొడసం కైలాస్ టీచర్ వృత్తి చేస్తూ తనలో ఉన్న కలను మెరుగుపెడుతూ రాష్ట్రపతి అభినందనలతో పాటు భారత ప్రధాని నీ సైతం మంకీ బాత్ కార్యక్రమంలో తుడసం కైలాష్ గొప్పతనాన్ని వివరించడం అభినందనీయమనీ ఆదిలాబాద్ ఆదివాసి బిడ్డ గా గర్వించదగ్గ విషయమని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. మహాభారతాన్ని గోండి భాషలో తీర్చిదిద్దడమే,కాకుండా 360 పాటలను ఆదివాసి సంస్కృతిక భాషలో లోకించి ప్రశంసలు పొంది జిల్లాకు గర్వకారంగా నిలిచారన్నారు.. మాజీమంత్రి జోగు రామన్న తొడసాం కైలాస్ కుటుంబ సభ్యులను నివాసంలో కలిసి వారిని అభినందించారు. శాలువాతో ఘనంగా సత్కరించి తనకున్న కళ పోషణను అడిగి తెలుసుకుని వారు చేసిన కృషిని పూర్తి సహకారం ఉంటుందన్నారు.

## జూలై 9న సార్వత్రిక సమ్మె..

మణుగూరు :అమృత్ తెలంగాణ: జులై 9 సార్వత్రిక సమ్మె లో పాల్గొన్న కార్మికులకు నో పే నో వర్క్ గా గుర్తించి పర్చేస్ మరియు ఫారెస్ట్ విభాగాలలో కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ రద్దు చేయాలని శనివారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాసచారి కి వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ..కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ నేపథ్యంలో నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని నిరసిస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై తొమ్మిది దేశవ్యాప్త సమ్మె పిలుపు ఆపై మణుగూరులో కూడా కాంట్రాక్టర్లు సమ్మెలో పాల్గొన్నారనీ అన్నారు. అలాగే పెనాల్టీ విధించవద్దని ఏరియా అకౌంట్ సెక్షన్ కి తగు విధంగా ఆదేశాలు కూడా జారీ చేయాలని జిఎం గారిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా పత్తి దేశ రైతన్నలకు ఉరి

అమెరికా పత్తి వద్దు ఆదిలాబాద్ పత్తి ముద్దు

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్




సిపిఎం పార్టీ ఆదిలాబాద్ లో నిరసన దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమెరికా పత్తికి నిరసన ఆదిలాబాద్ బస్టాండ్ ముందర అమెరికా పత్తి దగ్ధం ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ.... అమెరికా నుండి జీరో తారీఫ్ తో పత్తి దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవలిని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల దేశంలోని రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుంది అని అన్నారు ఆదిలాబాద్ ని ఆసియా ఖండంలోనే అత్యంత నాణ్యమైన పత్తి అన్నారు అలాంటి రైతులు భవిష్యత్తులో పత్తిని గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేక అప్పుల పాలై పత్తి పంటను పండించడమే మానేస్తారని అన్నారు.ఆదిలాబాద్ మార్కెట్ పత్తి పంటనే ప్రధాన ఆధారం రైతులు దివాలా తీస్తే అనువారియంగా దీని యొక్క ప్రభావం అన్ని రంగాల మీద పడుతుందని అన్నారు తద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆర్థికంగా దివాలా తీస్తుందని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ విధానాన్ని ప్రజలందరూ, రైతులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అందుకోసం సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు,పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్,సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న ఆర్. మంజుల,ఆర్.సురేందర్,నెల్ల స్వామి ఆత్రం కిష్టన్న, నాయకులు కే.ఆశన్న, బొజ్జ గంగారం,పోచక్క పాల్గొన్నారు.

## స్నేహితుల కోసం 26,000 ఆర్థిక సాయం



స్నేహితునికి బాసట నిలుస్తున్న మిత్రులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : అనారోగ్యం తో బాధపడుతున్న స్నేహితునికి తోటి స్నేహితులు అండగా నిలిచారు మండలం దన్నారా గ్రామానికి చెందిన మహేందర్ ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ జరిగింది కీమో చికిత్స కోసం అతను హైదరాబాద్ వెళ్తుండగా 2000బి2001 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు26 వేలు పోగు చేశారు మహేందర్ ఇంటికెళ్లి డబ్బు అందజేశారు కుటుంబానికి బాసట నిలిచారు అనిల్ ముత్యాల రవీందర్ జయ సారథి షేక్ మహ్మద్ రఫీ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాలకు ప్రింటర్ వితరణ..

వీర్నపల్లి : అమృత్ తెలంగాణ: వీర్నపల్లి మండలం గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు, గ్రామానికి చెందిన ఉద్యోగులు రూ.20 వేల విలువైన ఒక కలర్ ప్రింటర్ ను విరాళంగా ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ప్రింటర్ ను ప్రధానోపాధ్యాయుల కు అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ఇప్పటికే విద్యుత్, మూత్రశాలలు, స్కావెంజర్ సేవలు, ఆధునిక గదులు వంటి మౌలిక వసతులను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పరిధిలో లేని మరిన్ని అవసరాలను తాము తీరుస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదువుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగల శ్రీనివాస్, కమిటీ సభ్యులు గజ్జెల ప్రశాంత్, న్యాత రాజశేఖర్, ఉపాధ్యాయులు కూలేరి ప్రేమ్ సాగర్, రవి నాయక్, మంజుల, కవిత హాజరయ్యారు.

# గణేష్ నిమజ్జనం శోభాయాత్ర ను ప్రారంభించిన శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉత్సవ సమితి సభ్యులు.



మాట్లాడుతున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



వినాయకునికి హారతి ఇస్తున్న జిల్లా పాలనాధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో శనివారం ఏర్పాటు చేసిన హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆద్వర్యంలో సార్వజనిక గణేష్ నిమజ్జనం శోభాయాత్ర కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, డీసీసీబీ చైర్మన్ అడ్డీ, ప్రత్యేక ఆహ్వానితులు మోహన్ రావు, బోజారెడ్డి, ఉత్సవ సమితి సభ్యులు, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ నిమజ్జనం శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ జిల్లాలో గత 60 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం విజయవంతంగా కొనసాగడం ఆనవాయితీగా వస్తున్నదని, హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఐకమత్యంగా ఉండి జిల్లాలో ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుందని ఈ సందర్భంగా హిందూ బంధువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదిలాబాద్ జిల్లాకు మంచి చరిత్ర ఉందని కొనియాడారు. బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు , సామాజిక సంస్కర్త అయిన లోక్మాన్య బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్నామనీ, గణేష్ ఉత్సవాలను ప్రజలలో ఏకత్వాన్ని, జాతీయ చైతన్యాన్ని పెంపొందించేందుకు ఒక సాధనంగా మారుస్తూ 1893లో ప్రజా స్థాయిలో ఉత్సవాల ప్రారంభానికి పూనుకున్నారని తెలిపారు ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశం ప్రజల మధ్య ఐక్యతను పెంచడం, సాంస్కృతిక చైతన్యాన్ని కలిగించడం, యువతలో దేశభక్తిని నింపడం. ఉత్సవాల సందర్భంగా వివిధ కళా ప్రదర్శనలు, భక్తిగీతాలు, నాటకాలు, ప్రజా ఉపన్యాసాలు, స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతలు, ఎంతో శ్రద్ధా భక్తితో ఈ పదకొండు రోజులు ఎంతో ఘనంగా గణేషుడికి పూజలు నిర్వహించారని, ఆయా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా కొనసాగుతున్నదని, నిమజ్జన శోభాయాత్ర కూడా అలాగే జరగాలని అన్నారు.

భాగ్యనగరం తరువాత అదిలాబాదుకు ప్రత్యేక స్థానం దక్కిందని, ఆదిలాబాద్ వాసులు గర్వపడాలని, ప్రపంచ దేశాలు మన దేశంలో హిందూ ధర్మ సంస్కృతి సంప్రదాయాల పై దృష్టి సారించారన్నారు. మన హిందూ సాంప్రదాయం, సంస్కృతిని కాపాడుకోవాలని, యువత ఈ మార్గం లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వుల పత్రాలను అందజేసిన కలెక్టర్



నూతన జిపిఓ నియమక పత్రాలు ఇస్తున్న జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "జిల్లాలో మొత్తం 83 మంది అభ్యర్థులు గ్రామ పాలనాధికారి (GPO) అర్హత సాధించారు," అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తీర్ణులైన గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. అనంతరం, నియామక ఉత్తర్వులు అందుకున్న GPO లు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా అభివృద్ధికి గ్రామ పాలనాధికారుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.

గ్రామ స్థాయిలో సమర్థవంతమైన పాలన, పౌర సేవల మెరుగుదల కోసం ప్రతి అధికారి తన బాధ్యతను నిజాయితీగా నిర్వహించాలని ఆయన సూచించారు.

# జిల్లా కేంద్రంలో ప్రైవేట్ టీచర్ల సన్మానం - కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ చేతుల మీదుగా ఘనంగా కార్యక్రమం"




ట్రస్మా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జిల్లా పాలన అధికారి




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : శనివారం జిల్లా కేంద్రంలో నీ STU bavan lo ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ,ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర తస్మా అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు అనంతరం ఉపాధ్యాయులకు మెమోటేషన్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎంఎల్ఏ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాద్యాయుల చేతిలో ఉ ందని, ఉన్నత శిఖరాలకు చేరుకునేలా వారిని ప్రోత్సహించాలని, అలాగే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 55% విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే చదువుకుంటున్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు , ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాల పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో ప్రైవేట్ స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావు , సెక్రటరీ ఆదినాద్ , ట్రెజరర్ పటాస్కర్ , అడ్వైజర్ పురుషోత్తం , కరస్పాండెంట్ రమణ స్వామి , స్వత్మారాం ,, హామీర్ , రామకృష్ణ , షబ్బీర్ తదితరులు ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

# హైదరాబాద్ సంజన కోటి యార్డ్ క్లబ్ హౌస్ వినాయక మండపంలో కోలాటం భజన కీర్తనలతో అలరించిన గోదురు కళా శక్తి బృందం

## అంతరించిపోతున్న కలలకు ఆయువు పోస్తున్న గోదూరు కళా శక్తి బృందం







గోదూరు కళాశక్తి కోలాటనృత్య ప్రదర్శన




కళాకారులను జ్ఞాపికతో బహుకరిస్తున్న జే ఎన్ వెంకట్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 6 ఇబ్రహీంపట్నంలోని గోదూరు కళా శక్తి బృందం వారు హైదరాబాదులోని మేడ్చల్ జిల్లా కండ్లకోయ విలేజ్ లోని సంజన క్లబ్ హౌస్ వినాయక మండపంలో కోలాట జానపద పాటలచే అబ్బురపరిచారు భజన సంకీర్తనచే భక్తి పాటలు హారతి పాటల తో అందరిని భక్తి పరవశ్యంలో మైమరిపించారు అంతరించిపోతున్న కలలను మా ముందు ప్రదర్శించి మమ్మల్ని భక్తి పారవశ్యంలో ముంచెత్తిన గోదూరు కళాశక్తి బృందం వారిని కమిటీ సభ్యులు కాలనీవాసులు అభినందించారు అనంతరం కళాశక్తి సభ్యులను ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఎన్ వెంకట్ సన్మానించి జ్ఞాపిక బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ తెలు కంటి గంగాధర్ చెట్ల జోగేశ్వర్ మంతే రాజేందర్ సోమ పద్మారావు సోమ శ్రీనివాస్ కట్ట శ్రీనివాస్, రాజేందర్ కోర్టి యాడ్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర లో హల్చల్ చేసిన మహిళ - కేసు నమోదు చేసిన నిర్మల్ పోలీసులు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల హెచ్చరిక నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా, నిజామాబాద్‌కు చెందిన నసీం బేగం అనే మహిళ బురఖా ధరించి హల్చల్ చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఆ మహిళ పై నిర్మల్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. అదే విధంగా, ఈ సంఘటనకు సంబంధించి తప్పుడు వార్తలు, వదంతులు ఎవరైనా సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరించారు.

# నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి









అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు మున్సిపల్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి. శోభాయాత్ర మార్గమంతా శానిటేషన్ పనులు నిర్వహించి, గుంతలు పడిన రోడ్లను మరమ్మత్తు చేశారు. ప్రధాన కూడళ్లలో మొబైల్ టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించగా, మహిళలు, పిల్లలు, వృద్ధులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. బారికేడ్లు, మెరుగైన లైటింగ్, జనరేటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు బంగల్ పేట్ చెరువు (వినాయక సాగర్) వద్ద ప్రత్యేక నిమజ్జన ఘాట్ సిద్ధం చేయబడింది. 5వ రోజు నుంచే క్రేన్లను వినియోగంలోకి తెచ్చి, 7వ రోజు, 9వ రోజు, 11వ రోజు జరిగే నిమజ్జన కార్యక్రమాలకు సక్రమంగా వినియోగిస్తున్నారు. పెద్ద విగ్రహాల నిమజ్జనం సాఫీగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ బృందాలను మోహరించారు. మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు పనులు క్రమం తప్పకుండా కొనసాగించబడుతున్నాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అనౌన్స్‌మెంట్‌లు చేస్తూ, ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచారు. అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేశాం అని తెలిపారు.

# భాగ్యనగరం తర్వాత అదిలాబాద్ కు ప్రత్యేక స్థానం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వినాయక నిమర్జనం శోభాయాత్రలో భాగ్యనగరం తర్వాత ఆదిలాబాద్ కి ఎంతటి ప్రత్యేకత దక్కిందని దీనికి ఆదిలాబాద్ వాసులు గర్వపడాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు వినాయక చౌక్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శనివారంనిర్వహించిన సర్వజన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు.ప్రపంచ దేశాలు మన దేశంలోహిందూధర్మ సంస్కృతిసాంప్రదాయాలపై దృష్టి సారించారన్నారు తర్వాత గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి



మృతుడు దుంపల రాజు(ఫైల్ ఫోటో)

మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 06 మెట్ పల్లి పట్టణంలో పండుగ రోజున విషాదం చోటుచేసుకుంది. మెట్ పల్లి మండలం వెంపేట గ్రామంలో ఆర్టీసీ బస్సు ఢీకొని బైక్ పై వెళ్తున్న దుంపల రాజు (28) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మెట్ పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# అయిలాపూర్ లో శ్రీ అనంత పద్మనాభ స్వామి టెంపుల్ లో కోటి దీపోత్సవ కార్యక్రమం.



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 6 న కోరుట్ల సమీపంలోని అయిలాపూర్ గ్రామంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో అనంత చతుర్థశి సందర్భంగా కోటి దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మునీంధర్, గిరి ఆచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఇతర జిల్లాల నుండి వచ్చిన భక్తులు పాల్గొని స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం నూనె దీపాలతో కాంతులీనింది. హెూమాలు, హారతులతో భక్తితో నిండిన వాతావరణం నెలకొంది.

# వినాయక యూత్ సభ్యుల గొడవ, నింద భరించ లేక యువకుడు ఆత్మహత్య



మృతుడు మనోజ్ (ఫైల్ ఫోటో)

మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 06 మెట్ పల్లి పట్టణంలో వినాయక మండపం వద్ద జరిగిన చిన్న గొడవలో మనస్తాపానికి గురైన 10వ తరగతి విద్యార్థి కైరకొండ మనోజ్ (15) శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం జరగాల్సిన నిమజ్జన ఉత్సవానికి యూత్ సభ్యుల సంబంధించిన డబ్బుల విషయంలో గొడవ తలెత్తి సభ్యుల మధ్య మనస్పర్థల కారణంగా, నింద భరించలేక బాలుడు ఇంట్లో ఉరేసుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ ఘటనతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంగన్వాడీ టీచర్స్ కి ఘన సన్మానం...



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 6 కోరుట్లలోని అయిలాపూర్ లో టీచర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం జరిగింది. విద్యారంగంలో వారి సేవలను నిర్వాహకులు ప్రశంసించారు. క్లబ్ సభ్యులు టీచర్లకు శాలువాలు, పూలమాలలతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ టీచర్ల కృషిని గౌరవించేలా జరిగింది.

# జగిత్యాల పోలీస్ విధులకు ఆటంకం, కేసు నమోదు చేసిన పోలీసులు




జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 06 శుక్రవారం అర్ధరాత్రి జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న పోలీసులపై శంకులపల్లికి చెందిన బీరం రాజేష్ అతిగా మద్యం తాగి వచ్చి దురుసుగా ప్రవర్తిస్తూ విధులకు ఆటంకం కలిగించాడు. ఈ ఘటనపై జగిత్యాల టౌన్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ. కరుణాకర్ తెలిపారు. పోలీసు విధులకు ఆటంకం కలిగించిన సంఘటనపై విచారణ జరుగుతోందనీ ఎస్ఐ కరుణాకర్ తెలిపారు.

# సౌదీ అరబియా లో ఘనంగా వినాయక నవరాత్రులు




సామూహిక అన్న ప్రసాదం స్వీకరిస్తున్న యువకులు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 6 ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామ యువకులు ఆత్మకూరు యువకులు సౌదీ అరేబియాలోని జూబైలులో వినాయకుని నవరాత్రులు ఘనంగా నిర్వహించారు భక్తి శ్రద్ధలతో కొలచి ఈ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిమజ్జనం లొ భాగంగా భజనలు, పూజ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమం లొ గోధుర్ శ్రీధర్ గౌడ్, నటరాజ్ నర్సయ్య, రవీ, శేఖర్,అఖిల్, ప్రకాష్, శిరీష్, శివ,సతీష్,వికాస్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

## పలు గణేష్ మండపాలని దర్శించుకుని ప్రత్యేక పూజలు.. పలు ప్రాంతాల్లో అన్నదానం నిమజ్జన శోభాయాత్రలను ప్రారంభించిన శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి సన్మానిస్తున్న దృశ్యం



గణేష్ శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు నమస్కారం చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో కలెక్టర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన




గణేష్ శోభయాత్రలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

వినాయక మండపాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చివరి రోజు కావడంతో గణనాథుడికి నిర్వహించిన ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మండల్ నిర్వాహకులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అటు తన స్వగ్రామమైన మావల లో ప్రతిష్టించిన గణేష్ మండపాల్లో పూజాది కార్యక్రమాల్లో పాల్గొని మహారాష్ట్ర డోల్ కళాకారులచే నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించి గణనాథుడి ఊరేగింపులో పాలుపంచుకోవడం జరిగింది. అటు కెఆర్కె కాలనీ, దస్నాపూర్ కాలనీల్లో నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ పండగ అంటేనే చిన్నా పెద్దా, ఊరూ వాడా పండగ వాతావరణం నెలకొంటుందన్నారు. ఎంతో ఇష్టమైన గణనాథుడికి 11 రోజుల పూజల అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని సైతం అంతే వైభవంగా చేపట్టడం మన సంస్కృతికి అద్దం పడుతోందన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయుడు రాచేవాడ్ గంగా ప్రసాద్ కు ఘన సన్మానం:... విద్యారంగానికి ఆయన సేవలు అమోఘం....







ఆదర్శ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న నర్సాపూర్ జి మండల మిత్ర బృందం దృశ్యం

నిర్మల్ నర్సాపూర్ జి, సెప్టెంబర్ 6: భైంసాలోని కిసాన్ గల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచేవాడ్ గంగా ప్రసాద్‌కు, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం జరిగింది. విద్యారంగంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త జాదవ్ మోతిలాల్ పటేల్, మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల చదువు కోసం గంగా ప్రసాద్, చేస్తున్న కృషి అసాధారణమని కొనియాడారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో, వారిని ప్రోత్సహించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని మోతిలాల్ పటేల్ తెలిపారు. తన సొంత డబ్బులతో విద్యార్థుల చదువు కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కూడా గంగా ప్రసాద్, సేవలను ప్రశంసించడం గొప్ప విషయమని పటేల్ అన్నారు. ఈ గుర్తింపు ఆయన అంకితభావానికి, నిస్వార్థ సేవకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సన్మానం యువ ఉపాధ్యాయులకు స్ఫూర్తినిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సయ్యద్ కలీం, డాక్టర్ కే ఎల్ రాములు, అమృత్ తెలంగాణ స్టేట్ బ్యూరో ఎండి జాబిర్, సంతోష్ రామ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, గంగా ప్రసాద్ లాంటి ఆదర్శ ఉపాధ్యాయులు మనకు గర్వకారణమని వారు తెలిపారు.

# ప్రముఖ పాలజ్ కర్ర వినాయకుని లడ్డు మహా ప్రసాదం: వేలం పాట.

## పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు..... వేలం పాటలో1,02000. రూపాయలకు లడ్డు మా ప్రసాదం పొందిన డాక్టర్ సపా పండరి,.....




శోభయాత్రలో భాగంగా




గణపతి లడ్డు మహా ప్రసాదంతో డాక్టర్ సాప పండరి

అమృత్ తెలంగాణ తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్ర లోని పాలజ్ గ్రామంలో ప్రముఖ సార్వజనిక్ విఘ్నేశ్వరుడి లడ్డును 1, 02000 రూపాయలకు డాక్టర్ సాప పండరి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ 1948 నుండి ఇప్పటి వరకు 78 సంవత్సరాలుగా ఒకే కర్రతో నిర్మల్కు చెందిన వడ్ల గుండప్ప అనే కళాకారుడు ఇట్టి విగ్రహాన్ని తయారు చేశాడని, నిమజ్జనం రోజున పూజారులు నీళ్లు చల్లి, తోడు గణపతిని మాత్రమే నీటిలో నిమజ్జనం చేస్తారని,అటువంటి మహా గణపతి వర ప్రసాదము నవరాత్రులు పూజలు అందుకొని నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆ వినాయకుడు సమృద్ధిగా వర్షాలు కురిపించి, పాడిపంటలుతో రైతులు ఆనందంగా ఉండాలని ఆ వినాయకుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రఘువీర్ బందేల్వార్, ఉపాధ్యక్షులు పుప్పల్వార్ బాలాజీ, ఆర్యవైశ్య సంఘం భైంసా సభ్యులు సాప పండరి కి ప్రత్యేక పూజలు చేయించి,శాలువాతో ఘనంగా సన్మానించి, వినాయకుని ప్రతిమను అందించారు.

ఈ కార్యక్రమంలో కుబీర్ గ్రామానికి చెందిన కుబీర్ మండల మాజీ ఎంపీపీ వడ్నం జ్యోతి నాగేశ్వర్, బిజెపి మండల అధ్యక్షుడు ఏషాల దత్తాత్రి, పద్మశాలి సంఘం కుబీర్ అధ్యక్షులు చిలుక గజేందర్, మిత్రులు సీతావార్ రాజారాం, కోల్సిక్ వార్ సతీష్, అలికే దత్తాత్రి, గాజుల దత్తాత్రి, తిప్ప మహేష్ సాప పండరి తండ్రి సాప భూమన్న పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# 2 డిజె లు సీజ్ - రూరల్ సిఐ కె ఫణిదర్

నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చేలా డీజే ల ఏర్పాటు.
తలమడుగు మండలం, కోడద్ గ్రామంలో ఒకటి, సుంకుడి గ్రామంలో ఒక ఘటన.
కోడద్ గ్రామంలో మహారాష్ట్ర నుండి డీజే, నిబంధనలకు విరుద్ధంగా లేజర్ లైట్లు ఏర్పాటు, కేసు నమోదు.
సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారమే సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలి.
డీజే యజమానులు, ఆపరేటర్లపై 2 కేసులు నమోదు






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సుప్రీంకోర్టు నియమ నిబంధనకు లోబడి సౌండ్ బాక్సను ఏర్పాటు చేయాలని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపారు. శుక్రవారం తలమడుగు మండలం సుంకిడి గ్రామం నందు మహారాష్ట్ర నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చేలా డీజే తీసుకువచ్చి అదేవిధంగా లేజర్ లైట్లను ఏర్పాటు చేసినందుకుగాను డీజే ను మరియు వాహనాన్ని సీజ్ చేసి తలమడుగు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా కోడద్ గ్రామం నందు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ శబ్దం వచ్చేలా ఎక్కువ బాక్సులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగినందుకుగాను డీజే యజమానులు మరియు ఆపరేటర్ల పై రెండు గ్రామాలలో రెండు కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. వీరిద్దరూ సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజే లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని అతిక్రమించిన వారి పై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు ఎస్ఐ డి రాధిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు కు లోకేశ్వరం మండల మాజీ ప్రజా ప్రతినిదులు,నాయకుల పరామర్శ




అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ : లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజనేయులు వాళ్ల మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న లిలోకేశ్వరం మండల మాజీ ZPTC నగరం నారాయణ రెడ్డి లోకేశ్వరం మాజీ PACS చైర్మన్ చిన్నారావ్ ,లోకేశ్వరం మాజీ సర్పంచ్ మెండె శ్రీధర్ లోకేశ్వరం మాజీ MPTC జయసాగర్ రావ్ లోకేశ్వరం మండల మాజీ ఎంపీపీ శ్యామిడి నారాయణ రెడ్డి , దర్మోర మాజీ సర్పంచ్ భాస్కర్ తెలంగాణ ఉద్యమ కారుల సంఘం లోకేశ్వరం మండల అధ్యక్షులు సంటెన్న లి తదితరులు పరామర్శించి మనో ధైర్యాన్ని కలిగించారు.

# వన్వాట్ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిభిరం డా. సర్ఫరాజ్, అంకోలి.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రూరల్ ఆదిలాబాద్ మండలం లోని అ0కోలి ఆసుపత్రి పరిధిలోని మామిడిగూడ సబ్ సెంటర్ లో గల వన్వాట్ ఆశ్రమ స్కూల్ నందు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్టు డా సర్ఫరాజ్ ఒకప్రకటనలో తెలిపినారు, 79మంది విద్యార్థులకు పరీక్షలు జరిపి జ్వరం తో ఉన్న ముగ్గురికి రక్తపుతాలు తీసి ర్యాపిడ్ టెస్ట్ కూడా చేసి మందుగోళీలు ఇవ్వడమైనది మిగిలిన పిల్లలకు సర్ది, జలుబు,, దగ్గు, ఉన్నవారికి మందులు ఇచ్చినారు, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గూర్చి హెల్త్ సూపర్వైజర్ బి. సుభాష్ పిల్లలుకు చెప్పడం జరిగినది, కార్యక్రమం లో బొమ్మెత సుభాష్, హెల్త్ అసిస్టెంట్స్ ఇందుబాయి, పవార్ ప్రేమ్ సింగ్, ఆశా సుమిత్ర, పాఠశాల హెడమాస్టర్ వెంటటేశ్వర్ రావు, స్కూల్ సిబ్బంది నారాయన్, కిషన్, లింగన్న,స్కూల్ ANM సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

# 10వేల 5వందల ఎకరాల్లో పంట నష్టం: ఆర్డీవో పార్ధసింహారెడ్డి

నాగిరెడ్డిపేట్ :అమృత్ తెలంగాణ: ఇటీవల కురిసిన భారీ వర్షాలు మంజీర నదికి వచ్చిన వరదల కారణంగా ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో 10 వేల 5 వందల ఎకరాల్లో వివిధ రకాల పంటలకు నష్టం జరిగిందని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రావుతో కలిసి భారీ వర్షాల కారణంగా నాగిరెడ్డిపేటలోని పటేల్ చెరువు తెగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. తెగిపోయిన చెరువును పూడ్చడానికి రూ.27 లక్షలతో టెండర్లు పిలుస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..డివిజన్ పరిధిలోని నాగిరెడ్డిపేట,లింగంపేట్, ఎల్లారెడ్డి, గాంధారి మండలాల్లో వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు సుమారు 10500 ఎకరాల్లో పంటలకు నష్టం సంభవించినట్టు ఆయన తెలిపారు. పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువకు 20 చోట్ల గండ్లు పడ్డాయని వీటి మరమ్మతులు చేపట్టుటకు నామినేషన్ పద్దతిలో పనులు చేపడతామని తెలిపారు. గండ్లు ఏర్పడిన పనిని బట్టి లక్ష నుండి 5 లక్షల వరకు నామినేషన్ పద్దతిలో పనులు అప్పగించి గండ్లు పూడ్చివేసి నీటి విడుదల చేస్తామని తెలిపారు. అలాగే భారీ వర్షాల కారణంగా డివిజన్ పరిధిలో 464 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు.

# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు .2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

# అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి


విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహా



రాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

# శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!

కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా



చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.




# ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com